RNI-TELTEL/2017/72695

29 జూలై 2023

శుభ
# తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :144

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రాజకీయాల్లోకి కేసీఆర్ మరో వారసుడు

### మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్ చార్జిగా కల్వకుంట్ల వంశీధర్ రావు

- అన్న కుమారుడికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి
- 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పాలిటిక్స్ లోకి
- తండ్రి రంగారావు పేరుతో సేవా కార్యక్రమాలు
- మొన్నటి వరకు సిద్దిపేట నుంచి పోటీ చేస్తారని టాక్
- అనూహ్యంగా పొరుగు రాష్ట్రం ఇన్ చార్జిగా నియామకం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ పాలిటిక్స్ లోకి కల్వకుంట్ల కుటుంబం నుంచి మరో వారు సుడొచ్చారు. ఆయనే కల్వకుంట్ల వంశీధర్ రావు.. కేసీఆర్ కు ఒక అన్న, తొమ్మిది మంది సోదరీ మణులు. అన్న పేరు రంగారావు. ఆయన పెద్ద కుమారుడే కల్వకుంట్ల వంశీధర్ రావు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పాలిటిక్స్ లోకి వచ్చిన వంశీధర్ రావు అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డట్టు తెలుస్తోంది. చిరంజీవి అభిమానిగా.. డై హార్డ్ ఫ్యాన్ గా కొనసాగారు. ఆ తర్వాత క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చిన వంశీధర్ రావు కొంత కాలంగా బాబాయ్ కేసీఆర్ కు దగ్గరయ్యారు. బీఆర్ఎస్ పాలిటిక్స్ లోనే ఉంటున్నారు. ఇటీవల తన తండ్రి రంగారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సిద్దిపేట కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో ఆయన సిద్దిపేట నుంచి

వివరాలు 2లో..



## కేసీఆర్ మీరు ఉండే మూడు నెలలైనా హైదరాబాద్‌ను పట్టించుకోవాలి

- అభివృద్ధి అంటే ఫ్లై ఓవర్లు కాదు, బస్తీలను కూడా బాగు చేయాలి
- నగరంలోని యూసుఫ్ గూడను పరిశీలించిన కేంద్ర మంత్రి
- నిజమైన హైదరాబాద్ ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- 80 శాతం నిధులు వస్తున్నా 8 శాతం ఖర్చు చేయడం లేదన్న కిషన్ రెడ్డి
- కల్వకుంట్ల కుటుంబమే రాజకీయాలు చేస్తోంది
- మంత్రి కేటీఆర్ కు కిషన్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ముఖ్యమంత్రి కేసీఆర్ మీరు ఉండే మూడు నెలలు అయినా హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోవాలని రానున్న రోజుల్లో హైదరాబాద్ నగర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని కనీస సౌకర్యాలు కల్పించ లేనటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. అంబర్‌పేట పటేల్ నగర్ నుండి ముసారంబాగ్ బ్రిడ్జ్ వరకు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ..

వివరాలు 2లో..

## దేశీయ కంపెనీలకు నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్

- భారత కంపెనీలు ఇక విదేశీ ఎక్స్ఛేంజీలు, అహ్మదాబాద్ ఐఎఫ్ఎస్‌సీలో నేరుగా లిస్టింగ్!
- త్వరలో అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి వెల్లడి
- 2020లో ప్యాకేజీకి ఆమోదం తెలిపినప్పటికీ... నోటిఫై కాని నిబంధనలు

వివరాలు 2లో..



## రూ.30 లక్షలు చెల్లించండి

### ఇండిగో ఎయిర్ లైన్స్‌కు డీజీసీఏ ఆదేశం



- గత కొంతకాలంగా వార్తల్లోకెక్కుతున్న ఇండిగో
- ఓసారి తోక భాగం రన్ వేను తాకిన వైనం
- గత ఆరు నెలల్లో ఇలాంటివి 4 ఘటనలు
- తీవ్రంగా పరిగణించిన డీజీసీఏ

వివరాలు 2లో..

## ఆగస్ట్ 3 నుండి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



- శాసన సభ, మండలి సమావేశాల తేదీల ఖరారు
- వచ్చే నెల మొదటి వారంలో సమావేశాలు ప్రారంభించాలని ప్రభుత్వ నిర్ణయం
- ఎన్నికలకు ముందు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ శాసన సభ సమావేశాలు ఆగస్ట్ 3వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ శాసన సభ, శాసనమండలి సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. వచ్చే నెల మొదటి వారంలో సమావేశాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 12తో ముగిశాయి. ఆరు నెలల గడువు ప్రకారం ఆగస్ట్ 11లోపు తిరిగి అసెంబ్లీ సమావేశం


వివరాలు 2లో..

## హిమాలయాల్లో 600 మిలియన్ల ఏళ్ల కిందట మహాసముద్రం...

### కనుగొన్న భారత్, జపాన్ పరిశోధకులు

- ఖనిజ లవణాల నిల్వల్లో చిక్కుకుపోయిన నీటి బిందువులు
- విశ్లేషించిన శాస్త్రవేత్తలు
- ఆ నీటి బిందువుల చరిత్ర ఇప్పటిది కాదని వెల్లడి

వివరాలు 2లో..





## వర్షాలకు హైదరాబాద్ సిటీయే మునిగిపోయింది

- ప్రత్యేక సందర్భాలలో వచ్చే వర్షాలకు మునగడం సహజమేనని వ్యాఖ్య
- చంద్రబాబు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్న బొత్స
- కుప్పం కంటే విజయనగరం చాలా బాగుంటుందన్న మంత్రి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ వంటి సిటీయే మునిగిపోయిందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఒకసారి ఆయన విజయనగరం

వివరాలు 2లో..

## గద్దర్ ను పరామర్శించిన పవన్ కల్యాణ్...



- అనారోగ్యం పాలైన గద్దర్
- జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స
- గద్దర్ ను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిపై చర్చించిన పవన్
- ప్రజాగాయకుడిని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న జనసేనాని

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి మిస్సింగ్.. హైదరాబాద్ లో పోస్టర్ల కలకలం

- వరదలతో జనం ఇబ్బంది పడుతున్నా రావట్లేదంటూ విమర్శలు
- ఎంపీ తీరును తప్పుబడుతున్న నియోజకవర్గ ప్రజలు
- మల్కాజ్ గిరి నియోజకవర్గంలో గోడలపై మిస్సింగ్ పోస్టర్లు

వివరాలు 2లో..




## భద్రాచలంలో మునిగిన స్నానఘట్ట ప్రాంతం..

- గోదావరి నీటిమట్టం 58 అడుగులకు చేరే అవకాశం!
- శుక్రవారం రాత్రి 52.1 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- ఇప్పటికే కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్

వివరాలు 2లో..



## ఇళ్ళలో ఒక్క వస్తువు కూడా పనికి వచ్చేలా లేవు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాను వర్షా అతలా కుతలం చేశాయి. వరంగల్ జిల్లాలో వరద నీరు పోటెత్తడంతో.. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంతేకాకుండా.. కొన్ని చోట్ల ప్రజలు వరదల్లో చిక్కుకొని కొన్ని గంటలపాటు

వివరాలు 2లో..

## అప్రమత్తం చేసినా పట్టించుకోరా..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారీ నుండి అతి భారీ వర్షాలు కు రుస్తాయని వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తూనే ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శుక్రవారం

వివరాలు 2లో..



# రాజకీయాల్లోకి కేసీఆర్ మరో వారసుడు

- మొదటి పేజి తరువాయి

బరిలోకి దిగుతారని ప్రచారం జరిగింది. ఇవాళ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మహారాష్ట్ర కమిటీ ప్రకటించారు. అనూహ్యంగా మహారాష్ట్ర ఇన్ చార్జిగా కల్వకుంట్ల వంశీధర్ రావు పేరు ఉంది. ఆయనను ఆ రాష్ట్ర పార్టీకి ఇన్ చార్జిగా నియమించారు.

**రంగారావు ఫౌండేషన్ తో సేవా కార్యక్రమాలు**

కేసీఆర్ తండ్రి కల్వకుంట్ల రాఘవరావుకు ఇద్దరు కుమారులు, తొమ్మిది మంది కుమార్తెలు. పెద్దకుమారుడు రంగారావు, చిన్నకొడుకు కేసీఆర్.. రంగారావుకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. వాళ్లే కల్వకుంట్ల వంశీధర్ రావు, కన్నారావు, రమ్యారావు. కేసీఆర్ కు ఒక కుమారుడు, ఒక కూతురు. వాళ్లే కే తారకరామారావు, కవిత. కల్వకుంట్ల వంశీధర్ రావు చిరంజీవికి వీరాభిమాని.. ఆయన ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. పీఆర్పీ నుంచి టికెట్ ఆశించిన వంశీధర్ రావుకు దక్కలేదని తెలుస్తోంది. రంగారావు కూతురు రమ్యారావు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆమె కేసీఆర్ పాలనపై విమర్శలు సంధిస్తున్న విషయం తెలిసిందే. కన్నారావు పాలిటిక్స్ లో పెద్దగా యాక్టివ్ గా లేరనే చెప్పాలి.

ఒకే కుటుంబం నుంచి ఆరుగురు

కల్వకుంట్ల వంశం నుంచి నాలుగో వ్యక్తిగా వంశీధర్ రావు యాక్టివ్ పాలిటిక్స్ లో నిలిచారు. ప్రస్తుతం కేసీఆర్, కేటీఆర్, కవిత కొనసాగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాగా, కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఐటీ శాఖ మంత్రిగా ఉన్నారు. కేసీఆర్ కూతురు కవిత ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. మొత్తంగా రాఘవరావు ఫ్యామిలీ నుంచి చూస్తే కేసీఆర్ మేనల్లుడు హరీశ్ రావు వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. అప్పుడు ఆ కుటుంబ సభ్యుల సంఖ్య ఐదుకు చేరుతుంది. సీఎం కేసీఆర్ సడ్డకుడి(తోడల్లుడి) కుమారుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. ఆయనను కూడా కలుపుకొంటే కేవలం ఒక్క కుటుంబానికి చెందిన వారే ఆరుగురు బీఆర్ఎస్ పాలిటిక్స్ లో ఉన్నట్టు లెక్క..

# అప్రమత్తం చేసినా పట్టించుకోరా..

- మొదటి పేజి తరువాయి

ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైందని.. ముందే మేల్కొని ఉంటే ఇంత ప్రాణ, ఆస్తి నష్టం జరిగేది కాదన్నారు. రాష్ట్ర అధికారులు కష్టపడుతున్నా.. సర్కార్ నుండి ఆశించిన సహకారం లేదని ప్రశ్నించారు. ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగేదాకా ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలెందుకు తీసుకోలేకపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం క్షమించరానిదని, దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లుగా సర్కార్ తీరు ఉందన్నారు. వరదలపై సీఎం కేసీఆర్ ఇంతవరకు నోరెత్తలేదని ప్రశ్నించారు. వరదల్లో చనిపోయిన కుటుంబాలకు రూ.20 లక్షలు, అలాగే వర్షాల కారణంగా ఇండ్లు కోల్పోయిన వారికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక, పునరావాస చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఆదివారం నియోజకవర్గంలో పర్యటిస్తా:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల తెలంగాణలో అపార ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ఇప్పటికే 20 మంది చనిపోయారని, మరో 25 మంది గల్లంతైనా.. ఇంతవరకు వారి ఆచూకీ లేదన్నారు. వేలాది సంఖ్యలో పశువులు చనిపోయాయని, ఇండ్లు మునిగిపోయాయని లక్షల ఎకరాల్లో పంట, ఆస్తి నష్టం జరిగింది. రోడ్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు వరదల వల్ల మరణాలు సంభవించాయే తప్పా.. ఇంత పెద్ద సంఖ్యలో ఎన్నడూ చనిపోయిన దాఖలాల్లేవని అన్నారు. ఇది ముమ్మాటికీ కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ముంపు బాధిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలిస్తానని తెలిపారు. అంతేగాక, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఇళ్ళలో ఒక్క వస్తువు కూడా పనికి వచ్చేలా లేవు

- మొదటి పేజి తరువాయి

బిక్కుబిక్కుమంటూ గడిపారు. అయితే.. ఇవాళ హనుమకొండ జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పది ఫీట్లకు పైగా వరద వచ్చిందని, ఇళ్ళలో ఒక్క వస్తువు కూడా పనికి వచ్చేలా లేవని ఆయన అన్నారు. బియ్యం, పప్పు, ఉప్పు అన్ని తడిచి ముద్ద అయిపోయాయన్నారు ఈటల రాజేందర్. గతంలో వరదల సమయంలో కేటీఆర్ తో కలిసి వచ్చి పర్యటించానని, గతంలో కొన్ని ఆక్రమణలను మా ముందే అప్పుడు కూల్చి వేశారన్నారు. సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో హైదరాబాదులో వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా హైదరాబాద్ వాసులను ఆదుకున్నారో.. అదే విధంగా ఇప్పుడు నాలుగు జిల్లాల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, నష్టపోయిన వారికి కనీసం 25 శాతం అయినా డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేస్తున్నా అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటికి 25వేల రూపాయల చొప్పున, వ్యాపారస్తులకు లక్ష రూపాయల లోపు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి బేషాజాలకు పోకుండా డబ్బులు రిలీజ్ చేయాలని ఆయన అన్నారు.

## కేసీఆర్ మీరు ఉండే మూడు నెలలైనా హైదరాబాద్‌ను పట్టించుకోవాలి

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నగరవాసులకు కనీస సౌకర్యాలు కల్పించలేనటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వం గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిందని ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని కిషన్ రెడ్డి తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ప్రజలందరూ వరదలతో ఇబ్బంది పడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా చిన్నపాటి వర్షానికే హైదరాబాద్ దగ్గర ప్రజలు ఉలిక్కిపడే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేస్తామని ఇస్తాంబుల్‌గా మారుస్తామని డల్లాస్ చేస్తామని వాషింగ్టన్ చేస్తామని అనేక రకాల ప్రకటనలు చేసినప్పటికీ కింది స్థాయిలో ఏ రకమైన మార్పు లేదని అన్నారు. ట్యాంక్ బండ్లో మురికి నీరు తీసేసి కొబ్బరి నీళ్ళు నింపుతానని చెప్పిన హామీ నుంచి మొదలుకొని మంచినీటి సమస్య ఓట్ల సమస్య వీధి దీపాలనుండి ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేనటువంటి అన్ని సమస్యలు హైదరాబాద్ నగరంలో ఉన్నాయి.. తెలంగాణ ప్రభుత్వం ఎంతసేపు హైటెక్ సిటీలో కొండాపూర్ లో మాదాపూర్ లో ఫ్లైఓవర్లు స్కై ఓవర్లు రకరకాల రంగులు పూసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం తప్ప హైదరాబాద్లో పేద మధ్యతరగతి ప్రజలు నివసించే పాత బస్తీ వాసులపై ప్రభుత్వం కుట్రపూరితంగా కక్షగట్టి నట్లు వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు..

## భద్రాచలంలో మునిగిన స్నానఘట్ట ప్రాంతం..

**హైదరాబాద్** :కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఆగిపోయాయి! అయితే ఇప్పటి వరకు కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వస్తుండటంతో పలు నదులలో నీటి ప్రవాహం పెరుగుతోంది. గోదావరి నదికీ వరద నీరు పెరుగుతుండటంతో ఉగ్రరూపం దాల్చింది. శుక్రవారం రాత్రి ఏడు గంటలకు గోదావరి నీటి మట్టం 52.1 అడుగులకు చేరుకుంది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నీటి మట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. గోదావరి నీటి మట్టంద పెరుగుతుండటంతో భద్రాచలంతో పాటు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. భద్రాచలంలో స్నానఘట్టాల ప్రాంతం పూర్తిగా నీట మునిగింది. గోదావరి ఒడ్డుకు ఎవరూ వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేయడంతోపాటు బందోబస్తు ఏర్పాటు చేశారు. నీటి మట్టం 56 అడుగుల నుండి 58 అడుగులకు చేరుకునే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## డల్లాస్ ఏదీ అని ప్రశ్నిస్తే జీహెచ్ఎంసీ కమిషనర్ సీరియస్‌గా వెళ్లిపోయారు: అంజన్ కుమార్ యాదవ్

### వరద బాధితులకు రూ.10వేలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్

### కేటీఆర్ ఏం చెప్పకపోవడంతో కమిషనర్ హామీ ఇవ్వలేదన్న అంజన్ కుమార్

### నిత్యావసర సరుకులు అందించాలని కోరిన కాంగ్రెస్

హైదరాబాద్‌లో వరద బాధితులకు తక్షణమే రూ.10,000 ఆర్థిక సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడించింది. ఈ సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... నగరాన్ని డల్లాస్ చేస్తామని చెప్పారని, మరి డల్లాస్ ఏదీ అని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ప్రశ్నిస్తే సీరియస్ గా వెళ్లిపోయారని చెప్పారు. వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.
కేటీఆర్ ఇంకా ఏమీ చెప్పనందునే కమిషనర్ ఎలాంటి హామీ ఇవ్వలేదన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి మాట్లాడుతూ... ముంపు ప్రాంతవాసులకు నిత్యావసర సరుకులు అందించాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.

**రీట్వీట్ చేసిన రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ నీట మునగడంపై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తమ పార్టీ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టామని, అయితే పోలీసులు తమను అడ్డుకొని అరెస్ట్ చేశారని ఎన్ఎస్‌యూఐ తెలంగాణ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ చేసిన ట్వీట్ ను రేవంత్ రెడ్డి రీట్వీట్ చేశారు. పోలీసులు తమను అమానుషంగా అడ్డుకొని అరెస్ట్ చేసినట్లు వెంకట్ పేర్కొన్నారు.

హైదరాబాద్ వరదలతో అల్లాడుకుంటే కేటీఆర్, కేసీఆర్ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు... జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడించారని తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్ చేసింది. ఉపాధి లేని పేదలకు, కార్మికులకు రూ.10,000 చొప్పున వెంటనే ఇవ్వాలని, వరదల్లో మునిగిపోయిన ప్రాంతాలను వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.



## వర్షాలకు హైదరాబాద్ సిటీయే మునిగిపోయింది

వచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూడాలని సూచించారు. కుప్పం కంటే మా జిల్లా ఎంతో బాగుంటుందన్నారు. వర్షాల నేపథ్యంలో ముంపుపై విపక్షాలు విమర్శించడం మీదా బొత్స స్పందించారు. వర్షాలకు హైదరాబాదే మునిగిపోయిందని గుర్తు చేశారు. ప్రత్యేక సందర్భాలలో వచ్చే వర్షాలకు మునగడం సహజమన్నారు.

**హైకోర్టు నోటీసులపై స్పందన**

అమ్మఒడి సభకు విద్యార్థులను తీసుకువెళ్లడంపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కార్యదర్శికి హైకోర్టు నోటీసులు ఇవ్వడంపై బొత్స స్పందించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు రావడంలో తప్పులేదన్నారు. వారు కాకుండా ఇలాంటి కార్యక్రమాలకు సినిమా యాక్టర్లు వస్తారా? అని ప్రశ్నించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల రాకపై కోర్టు సూచనలు ఇస్తే పాటిస్తామన్నారు.

## రూ.30 లక్షలు చెల్లించండి

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్ లైన్స్ పై డీజీసీఏ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) జరిమానా కొరడా ఝుళిపించింది. ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యకలాపాలు, ట్రైనింగ్, ఇంజినీరింగ్ విధివిధానాలకు సంబంధించిన వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్టు డీజీసీఐ గుర్తించింది. దాంతో, ఇండిగో సంస్థకు రూ.30 లక్షల జరిమానా వడ్డించింది. డీజీసీఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వివిధ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పత్రాలు, ప్రక్రియల్లో సవరణలు చేపట్టాలని స్పష్టం చేసింది. గత కొంతకాలంగా ఇండిగో సంస్థ తరచుగా వార్తల్లోకెక్కడం తెలిసిందే. ఓసారి ఇండిగో విమానం తోక భాగం రన్ వేను ఢీకొట్టింది. ఇలాంటి సమస్యలు ఒకటి కాదు.... ఈ ఆరు నెలల్లో నాలుగు పర్యాయాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో, ఇండిగో వ్యవస్థలపై డీజీసీఐ నిశితంగా దృష్టి సారించింది. వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్టు వెల్లడి కావడంతో నోటీసులు జారీ చేసింది. ఇండిగో జవాబు ఇచ్చినప్పటికీ, సంతృప్తి చెందని డీజీసీఏ తాజాగా జరిమానా నిర్ణయం తీసుకుంది.

## గద్దర్ ను పరామర్శించిన పవన్ కల్యాణ్...

**హైదరాబాద్** :ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో జనసేనాని పవన్ కల్యాణ్ స్పందించారు. గద్దర్ చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి పవన్ వెళ్లారు. గద్దర్ ను కలుసుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. పవన్ రాకతో గద్దర్ ముఖంలో ఉత్సాహం కనిపించింది. జనసేనాని ఆయనను ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై మాట్లాడుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని పవన్... గద్దర్ కు సూచించారు. గద్దర్ ఏ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరారన్నది తెలియరాలేదు.

## దేశీయ కంపెనీలకు నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్

కంపెనీలు ఇక విదేశీ ఎక్స్ఛేంజీలు, అహ్మదాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్సీ)లో నేరుగా లిస్టింగ్‌కు వెళ్లవచ్చని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం తెలిపారు. త్వరలో ఈ వెసులుబాటు అందుబాటులోకి రానుంది.దేశీయ కంపెనీలకు ఇది కచ్చితంగా శుభవార్తే. అంతర్జాతీయ మార్కెట్లలోని వివిధ ఎక్స్ఛేంజీల్లో భారత కంపెనీలు నేరుగా లిస్ట్ అయితే ఆయా కంపెనీలకు విదేశీ నిధులు పొందడానికి వీలు కలుగుతుంది. 2020 మేలో కరోనా సమయంలో కేంద్రం ఆమోదించిన ప్రత్యేక ప్యాకేజీలో ఇది కూడా ఉంది. అయితే నిబంధనలను నోటిఫై చేయలేదు. త్వరలో దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. మరికొన్ని వారాల్లో దీనికి సంబంధించి విధివిధానాలు ఖరారు కానున్నాయి. ముంబైలో జరిగిన కార్పొరేట్ డెట్ మార్కెట్ డెవలప్‌మెంట్ ఫండ్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్మల మాట్లాడారు. విదేశాల్లో దేశీయ కంపెనీల సెక్యూరిటీలను నేరుగా లిస్టింగ్ చేసే సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఐఎఫ్ఎస్సీలోనూ లిస్టెడ్, అన్ లిస్టెడ్ కంపెనీలు నేరుగా లిస్ట్ అయ్యే అవకాశాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. దీంతో విదేశీ నిధులు సమకూర్చుకోవడంతో పాటు మంచి వాల్యుయేషన్ కు అవకాశముందన్నారు.
దేశీయ కంపెనీలకు మొదట ఐఎఫ్ఎస్సీలో అనుమతిచ్చి, ఆ తర్వాత ఏడెనిమిది ఎంపిక చేసిన దేశాల్లోని స్టాక్ ఎక్స్ఛేంజీలకు అనుమతిస్తారని అధికారులు చెబుతున్నారు. తొలి దశలో అమెరికా, బ్రిటన్, కెనడా, స్విట్జర్లాండ్ వంటి దేశాల్లో లిస్టింగ్ కు అవకాశమివ్వనున్నట్లు అధికారులు తెలిపారు.
ప్రస్తుతం ఓ కంపెనీ విదేశీ మార్కెట్లో అడుగు పెట్టాలంటే దేశీయంగా లిస్ట్ కావాలి. కేంద్రం నిర్ణయంతో ఇకపై నేరుగా విదేశీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కు వీలుంటుంది.

## ఆగస్ట్ 3 నుండి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- మొదటి పేజి తరువాయి

కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ మొదటి వారంలో అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం కానుంది. ఎన్నికలకు ముందు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు అయ్యే అవకాశముంది.

## హిమాలయాల్లో 600 మిలియన్ల ఏళ్ల కిందట మహాసముద్రం...

సంవత్సరంలో 365 రోజులూ మంచుతో కప్పబడి ఉండే హిమాలయాల్లో మహాసముద్రం ఆనవాళ్లు ఉన్నాయంటే ఆశ్చర్యం కలగకమానదు. సుమారు 60 కోట్ల సంవత్సరాల కిందట హిమాలయాలు ఉన్న ప్రాంతం ఓ మహాసముద్రం అని భారత్, జపాన్ దేశాలకు చెందిన పరిశోధకులు కనుగొన్నారు. ఈ మంచు పర్వతాల్లోని ఖనిజ లవణాల నిల్వల్లో చిక్కుకుపోయిన నీటి బిందువులను విశ్లేషించడం ద్వారా వారు ఈ విషయాన్ని గుర్తించారు. బెంగళూరుకు చెందిన ఐఐఎస్ సీ (ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్), జపాన్ కు చెందిన నిగటా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నారు. హిమాలయాల్లో లభించిన కాల్షియం కార్బొనేట్, మెగ్నీషియం కార్బొనేట్ ను విశ్లేషించగా, భూమండలంపై ఒకప్పుడు గొప్ప ఆక్సీజనీకరణ ప్రక్రియ చోటుచేసుకుందన్న విషయం వెల్లడైంది. దీనికి సంబంధించిన అధ్యయనం ప్రికేంబ్రియన్ రీసెర్చ్ పేరిట ప్రచురితమైంది.పరిశోధనకు సంబంధించి బెంగళూరు ఐఐఎస్ సీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన మేరకు... సుమారు 600 మిలియన్ సంవత్సరాల కిందట దట్టమైన మంచు ఫలకాలతో భూమి కప్పబడి ఉండేది. ఆ సమయంలో భూమి ఒక మంచు బంతిలా కనిపించేది. ఈ క్రమంలోనే భూమండలంపై ఆక్సిజన్ పరిమాణం అధికం కావడంతో, జీవరాశి పరిణామ క్రమానికి అదే నాంది పలికింది. అయితే, అంతరించిపోయిన ప్రాచీన మహాసముద్రాలు, శిలాజాలను సరిగా భద్రపరచకపోవడం వంటి కారణాల వల్ల భూగోళంపై ఏర్పడిన పరిణామాల మధ్య లింకులను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోలేకపోతున్నారు. ఇప్పుడు హిమాలయాల నుంచి బయటపడిన సముద్ర శిలల నుంచి కొంతమేర సమాచారం రాబట్టవచ్చని ఐఐఎస్ సీ పేర్కొంది. ప్రాచీన మహాసముద్రాలకు, ఇప్పటి మహాసముద్రాలకు తేడాలు తెలుసుకోవాల్సి ఉందని ఐఐఎస్ సీ పీహెచ్ డీ విద్యార్థి ప్రకాశ్ చంద్ర ఆర్య తెలిపారు. వాటిలో లవణీయత శాతం ఎంత, అవి ఆమ్లత్వం కలిగి ఉండేవా, క్షారత్వం కలిగి ఉండేవా, ఆ నీరు ఖనిజ లవణాలతో కూడినదా, కాదా, ఆ నీటి రసాయన, ఐసోటోపిక్ కాంబినేషన్ ఏంటనేది తెలియాల్సి ఉందని వివరించారు. వీటన్నింటిపై స్పష్టత వస్తే అప్పట్లో భూ వాతావరణం ఎలా ఉండేదన్న విషయంపై అవగాహన ఏర్పడుతుందని వెల్లడించారు.

శుభ తెలంగాణ RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
29 జూలై 2023
www.subhatelangana.in


# పథకం ప్రకారమే వినుకొండలో అల్లర్లు: మాజీమంత్రి ప్రత్తిపాటి

- వైకాపా అల్లర్లు, కేసులను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నాం: ప్రత్తిపాటి
- గుంటూరు జీజీహెచ్‌లో తెదేపా కార్యకర్తలను పరామర్శించిన ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29:** ఎమ్మెల్యే బొల్లా అవినీతిని ప్రశ్నిస్తున్నారనే అక్కసుతోనే పథకం ప్రకారం నిన్న వినుకొండలో తెదేపా శ్రేణులపై దాడులు చేయించారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. వైకాపా దాడిలో గాయపడిన బాధితులను గుంటూరు జీజీహెచ్‌లో తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రశాంతమైన వినుకొండలో అల్లర్లు సృష్టించి దాడి చేయించే విష సంస్కృతికి ఎమ్మెల్యే బొల్లా తెరలేపారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులను నిరోధించాల్సిన పోలీసులే వైకాపా కార్యకర్తలకు లాఠీలు ఇచ్చి సహకరిస్తారా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తెదేపా శ్రేణులపై హత్యాయత్నం కేసులు బనాయించడానికే సాక్షి ఛానెల్‌ను వినియోగించారని.. అరగంటలో ఘటనాస్థలికి సాక్షి ఛానెల్ ప్రతినిధులు, పోలీసు బలగాలు ఎలా రాగలిగాయని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పరిపాలన చేతగాక సీఎం జగన్ ప్రజాబలం కోల్పోయారని.. తెదేపాను భయభ్రాంతులకు గురిచేయడానికే అల్లర్లు సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రకు లభిస్తోన్న అపూర్వ స్పందనతో జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని.. అందుకే అల్లర్లు సృష్టించాలనే కుట్రలకు తెరలేపారని అన్నారు. ఎమ్మెల్యే బొల్లా ముందస్తు పథకం ప్రకారమే వైకాపా రౌడీమూకలు మారణాయుధాలతో వచ్చి దాడులకు పాల్పడ్డారన్నారు. తెదేపా శ్రేణులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో స్థానిక పోలీసులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పోలీసులు లేకుండా వస్తే బొల్లా సవాల్‌కు ప్రతి సవాళ్లేంటో తెదేపా శ్రేణులు చూపిస్తాయని ప్రత్తిపాటి తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉన్నందునే అల్లర్లు సృష్టించి లబ్ధికి యత్నిస్తున్నారని అన్నారు. కాల్పులు జరిపిన సీఐపై చర్యలు తీసుకోవాలని.. గొడవకు బాధ్యుడైన ఎమ్మెల్యే బొల్లాపై కేసు నమోదు చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అల్లర్లు సృష్టించి లోకేశ్‌బాబు పాదయాత్రకు అడ్డంకులు కలిగించాలనే దురుద్దేశం కనిపిస్తోందని అన్నారు. 144 సెక్షన్ పెట్టి యువగళం పాదయాత్రను అడ్డుకోవాలనే కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని.. ఆంక్షలను కూడా కేవలం తెదేపాకే పరిమితం చేశారని.. 144 సెక్షన్ పెట్టిన తర్వాత నిన్న రాత్రి బ్రహ్మనాయుడు ఏవిధంగా ర్యాలీ చేశారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే అయిన దగ్గర నుంచి బొల్లా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని.. విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడి ప్రజాబలం కోల్పోయాడని ప్రత్తిపాటి అన్నారు. ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని.. ఎన్ని అల్లర్లు సృష్టించినా తెదేపా వెనుకడుగు వేయబోదని అన్నారు. వైకాపా అల్లర్లు, కేసులను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉన్నామని.. బెయిల్ తీసుకోవడానికి కూడా సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. జైలుకైనా వెళ్తాం కానీ బెయిల్ తీసుకోబోమని అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పించుకోవాలని చూస్తే ప్రజలు క్షమించరని ప్రత్తిపాటి అన్నారు. త్వరగా రాక్షస పాలన అంతమై రామరాజ్యం లాంటి చంద్రన్న పాలన రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. ఆంజనేయులుకు తాము అండగా నిలుస్తామని.. వైకాపా కార్యకర్తలను తరిమికొడతామని ప్రత్తిపాటి హెచ్చరించారు.

# వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి దూకుడు... ఆర్థిక మంత్రితో భేటీ



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29:** ఏపీ బీజేపీ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన సమయం నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై పురందేశ్వరి విమర్శలు కొనసాగిస్తున్నారు. ఆర్థిక వ్యవహారాల పైన ఆరోపణలు చేస్తున్నారు. పురందేశ్వరి ఆరోపణలను ఏపీ ప్రభుత్వం ఖండించింది. లెక్కలు బయట పెట్టింది. ఇప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో అప్పులే మినహా ఆస్తుల కల్పన లేదని ఆరోపించారు. నిధుల మళ్లింపును నిర్మల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

# మణిపూర్ ఘటన పై నిరసన:ముస్లిం యూత్




**శుభ తెలంగాణ యర్రగొండపాలెం ఇంఛార్జి జూలై28:** మణిపూర్ లో మహిళల పై అత్యాచారానికి పాల్పడి వివస్త్రను చేసి ఊరేగించిన దుర్ఘటన భారత ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. ముస్లిం యూత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటన అమానుషమని యావత్ భారత సమాజం తలదించుకునేలా అల్లరి మూకలు ప్రవర్తించడం సిగ్గుచేటని ప్రతి పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలని ఆ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడ బలిమి వెంకటేశ్వరరావు, బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు కోటా. డేవిడ్, ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ జబిఉల్లా, వికేసి పార్టీ నాయకులు తూమాటి. అచ్చయ్య, బీసీ నాయకులు శ్రీరాములు, తూమాటి. బ్రహ్మనాయుడు, మైనార్టీ నాయకులు షేక్ చోటు, షేక్ షరీఫ్, మెడబలిమి. చిన్న,అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పసుమర్తి, గణపవరం విలీన గ్రామాల సమస్యలు మాకు సంబంధం లేదన్న మున్సిపల్ చైర్మన్ రఫాని..!



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29 :**
నామినేషన్ పద్ధతిన చేసిన 2 కోట్ల 70 లక్షల రూపాయల పనులు ఎక్కడ చేశారు.. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు
పసుమర్తి గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తారా చేయరా మేము రావాలా వద్దా
మంత్రి విడదల రజిని పసుమర్తి గ్రామానికి నాలుగు కోట్లు మంజూరు చేసాం అన్నారు..?
అడుగుతుంటే అదిగో ఇదిగో అని కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు
అభివృద్ధి పారిశుద్ధ్యం ప్రజారోగ్యం మంచినీటి సరఫరా కుక్కల నియంత్రణ,
తదితర విషయాలపై కౌన్సిల్ లోవాడి వేడి చర్చ ...
పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్లో శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో
ముందుగా ఎజెండాలోని 22 అంశాలను పొందుపరచగా అందులోని వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా తదితర విషయాలపై సభ్యులు చర్చ నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకుడు జమాల్ బాషా నామినేషన్ పద్ధతిన 2 కోట్ల 70 లక్షలకు జరిగిన పనులపై ఆర్ టి యాక్ట్ ద్వార ఇచ్చిన సమాచారం మాకు ఎందుకు ఇవ్వలేదు అని అనడంతో చైర్మన్ వెంటనే సంబంధిత అధికారులను పిలిచి వివరణ ఇవ్వమని చెప్పగా దానికి మునిసిపల్ కమిషనర్ మరియు డి ఈ మాట్లాడుతూ ఆర్ టి యాక్ట్ ద్వారా సమాచారం అడిగిన వారికి మేము ఇచ్చామని తెలిపారు. అందులోనే మీకు ఏది కావాలో చెప్తే దాన్ని విపులంగా చెప్పడానికి మేము సిద్ధమని తెలిపారు.
మీరు ఇచ్చిన సమాచారం లో
ప్రతి వార్డులోని పనులు ఏవేవి జరిగినాయి వాటి ఖర్చులు చెప్పమనగా!!! దానికి కమిషనర్ మొత్తం ఖర్చు రూపంలో ఉన్నదని ప్రతి వార్డులో ఉన్న పనులు మరియు వాటి ఖర్చు సంబంధిత సమాచారం సపరేటుగా చేసి 2 రోజుల్లోపు ఇస్తామని తెలిపారు. దీనిపై శ్రీనివాసరావు చైర్మన్ ముందస్తు అనుమతి తో నామినేషన్ పద్ధతిన లక్ష రూపాయలు చొప్పున సుమారు రెండు కోట్ల 70 లక్షల రూపాయలు పనులు చేసినట్లు మున్సిపల్ అధికారులు సమాచారం ఇవ్వడం జరిగిందని, ఆ 2 కోట్ల డెబ్బై లక్షల రూపాయలకు సంబంధించిన పనులు ఎక్కడ చేశారు ఏం పనులు చేశారు ఏ వార్డుల పరిధిలో చేశారు వివరాలు సోమవారం ఇవ్వాలని కోరడంతో మున్సిపల్ చైర్మన్ కలుగజేసుకొని పనులు చేసాం కాబట్టే సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినప్పుడు సమాచారం ఇవ్వడం జరిగింది అని అన్నారు. మీరు పనులు చేశామంటున్నారు కాబట్టి సమాచారం ఇచ్చామంటున్నారు ఎక్కడెక్కడ చేశారు వాటి వివరాలు ఇవ్వాలని మేము అడుగుతున్నాం అని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గట్టిగా నిలదీయడంతో కొంతసేపు మున్సిపల్ చైర్మన్ రఫానికి టిడిపి కౌన్సిలర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. చైర్మన్, మున్సిపల్ అధికారులకు 2 కోట్ల 70 లక్షలకు సంబంధించిన వివరాలను కౌన్సిల్ సభ్యులందరికీ రెండు రోజుల్లో అందజేయాలని ఆదేశించారు. గంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలిచిన వార్డుల పరిధిలో అడిగిన ప్రజా సమస్యలు పరిష్కరించరు, అభివృద్ధి పనులు చేయమన్న అదిగో చేస్తాం ఇదిగో చేస్తామని కాలయాపన చేస్తున్నారు. అవసరం లేని చోట మంత్రి, మంత్రి కుటుంబ సభ్యుల కు లబ్ధి చేకూరే విధంగా మున్సిపాలిటీ నుంచి మౌలిక వసతులు కల్పన ఆఘమేఘాల మీద నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఎటు చూసినా వీధి కుక్కల సమస్య నెలకొని ఉంది వాటి వల్ల ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందన్న మీకు చీమకుట్టినట్లయినా లేదని, గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని పట్టణ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా
వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ముందస్తు చర్యలు చేపట్టవలసిన పాలకులు అధికారులు నేటి వరకు చర్యలు తీసుకోకుండా మీన మేషాలు లెక్కించడం సబబు కాదని సూటిగా ప్రశ్నించారు, ఇప్పటికైనా చిత్తశుద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని మొన్నటి వరకు తాగునీటి సరఫరా లో మురుగునీటి సరఫరా మట్టి వాసనతో నీరు సరఫరా అయిందని ప్రస్తుతం సాగర్ నుండి చెరువుకు నీరు వస్తుంది. కావున పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా సమస్య తలెత్తకుండా కలుషితమైన మురుగునీరు కలిసి సరఫరా కాకుండా చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా జరపాలని సూచించారు. అనంతరం పసుమర్తి గ్రామానికి చెందిన 15వ వార్డు,, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు పసుమర్తి గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేస్తారా చేయరా కౌన్సిల్ సమావేశానికి రావాలా వద్దా తేల్చి చెప్పండి రావద్దంటే రామని అంతేగాని అడిగినప్పుడల్లా ఇదిగో అదిగో అని మాట్లాడటం పద్ధతిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మంత్రి విడదల రజిని గడపగడప ప్రోగ్రాంలో పసుమర్రు గ్రామంలోని సిసి రోడ్లను ఏర్పాటు చేయమని చెప్పగా నెల రోజుల్లో 4కోట్లు కేటాయిస్తానని తెలిపారు.. ఆ విషయం చెర్మన్ కు కూడా తెలుసు ఇన్ని తెలిసిన.. మా గ్రామంలో ఒక్క సీసీ రోడ్డు కూడా వేయించలేకపోయాం గ్రామ ప్రజలు మమ్మల్ని ఎందుకు ఎన్నుకున్నామని తిడుతూ ఉన్నారనీ చైర్మన్ ని నిలదీయడంతో దీనిపై కొంత సేపు వాగ్వాదచోటుచేసుకుంది, ఒక దశలో మున్సిపల్ చైర్మన్ పసుమర్తి, గణపవరం మాకు సంబంధం లేదని అన్నారు. అలా అయితే ఈ సమావేశం నుంచి వెళ్ళిపోతామని జాలాది సుబ్బారావు అన్నారు. గ్రామ ప్రజలు కడుతున్న పన్నులు తో గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళు తున్నామని చైర్మన్ కి తెలిపారు. దీనికి చైర్మన్ స్పందించి మరో 15 రోజుల్లో పనులు చేద్దామని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ కు మించి సౌకర్యాలు..

- ప్రజారోగ్యం విషయంలో రాజీనే లేదు..
- జగనన్న హయాంలో వైద్య విభాగం అత్యంత బలోపేతం

**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29:** ప్రజారోగ్యం విషయంలో రాజీ అనేదే లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిగారు ముందుకు సాగుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.
విజయవాడలోని పాత ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో నూతన ఎస్ ఎన్ సీయూ, ఎన్‌ఐసీయూ యూనిట్లను మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరో నెల రోజుల్లో మొత్తం కొత్తగా 12 ఎస్ ఎన్ సీయూ యూనిట్లు, 5 ఎన్ ఐ సీయూ యూనిట్లు ప్రారంభించబోతున్నామని చెప్పారు. విజయవాడలో కొత్తగా ప్రారంభించిన యూనిట్ల కోసం రూ.4.58 కోట్లు, 12 కొత్త ఎస్ ఎన్ సీయూ ల కోసం రూ.7.2 కోట్లు, 5 కొత్త ఎన్ ఐ సీయూ ల కోసం రూ. 3.89 కోట్లను తమ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఈస్ట్ సమన్వయకర్త దేవినేని అవినాష్ , వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి యం.టి.కృష్ణబాబు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29:** చిలకలూరిపేట పట్టణంలోని శుక్రవారం ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్ నందు డ్రైనేజీ లోని షిల్ట్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, 20 వార్డు ఇన్చార్జి షేక్ ఖలీల్, పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పట్టణంలోని అధిక వర్షాల వల్ల డ్రైనేజీ కూడుకుపోయి నీళ్లు రోడ్డుమీద నిల్వ ఉన్నటువంటి అన్ని వార్డులలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా కాలువలలో ప్లాస్టిక్ కవర్లు కొబ్బరి బొండాలు టీ కప్పులు వగైరా చెత్తను డ్రైనేజీలో వేయకుండా డస్ట్ బిన్ లో వేసి మున్సిపల్ సిబ్బందికి తోడ్పడవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29 :** ఏపీ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి(సీజే)గా జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులతో పాటు సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# భక్తి శ్రద్ధలతో మొహరం



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 29:** ఎడ్లపాడు మండల పరిధిలో పలు గ్రామాలలో కొండవీడు కోట, బోయపాలెం, తిమ్మాపురం, యడ్లపాడు, కారుచోల గ్రామాల్లో మొహర్రం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పెద్ద షరగత్తు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. పీర్ల చావిడిలకు విద్యుత్తు అలంకరణ చేశారు. కొండవీడులో ముజావర్లు అర్ధరాత్రి పీర్లు పట్టుకుని తిరుగాడే నిప్పుల గుండాన్ని సిద్ధం చేశారు.

# సమాజ సేవలో మేము సైతం అంటున్న " సైఫ్ మరియు ఆయన స్ప్రెడ్ ద లవ్ టీం "




**శుభ తెలంగాణ జులై 29(జిల్లా ప్రతినిధి ):-** కరోనా కష్ట కాలంలో ఎవరి ప్రాణాలు వారు కాపాడుకోవడంలో లీనమైతే...వారు మాత్రం నిరాశ్రయులకు అండగా నిలిచారు. అవగాహన లోపంతో నెలసరి సమయంలో హైజినిక్ కిట్ల పంపిణీ వాడలేని యువతులకు ఒక సామాజిక బాధ్యతగా భావించి కిట్ల పంపిణీ చేశారు. నేడు సమాజంలోని ఆకలితో అవురుమంటున్న అనేక మందికి తామే స్వయంగా ఇంటిలో వంట చేసి మీకు మేమున్నాం అంటూ ఆహార ప్యాకెట్లను తరచుగా అందిస్తూ... వారికి భరోసాగ నిలుస్తున్న కాజీపేట , కడిపికొండకు చెందిన పలు యువతి, యువకులపై ఒక ప్రత్యేక కథనం..నేడు యువత సినిమాలు, షికార్లు, ఆన్లైన్ గేములు అంటూ మొబైల్ ఫోన్లకు అతుక్కుని పోతున్న నేటి మాయ కాలంలో మాత్రం కొంతమంది యువత సమాజంపై గల సామాజిక స్పృహతో ఎంతో స్వచ్ఛమైన మనసుతో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మందికి ఆసరాగా నిలుస్తున్నారు. కన్న తల్లిదండ్రులను కరోనా మహమ్మారి కాటేస్తుంటే కన్న బిడ్డలుగా ఏమి చేయలేని బిడ్డలున్నారు... అట్లాంటి విపత్కర పరిస్థితుల్లో సమాజమే మా కుటుంబం ప్రజలే మా కుటుంబ సభ్యులంటూ తమకు తోచిన విధంగా ఆపద అన్న ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడంలో సైఫ్ మరియు ఆయన స్ప్రెడ్ ద లవ్ టీం మాత్రం ఎల్లవేళలా ముందుంది.సమాజంలో ఆడవారి సమస్యలపై చాలా చిన్నచూపు ఉంటుంది. కానీ వారి సమస్యలపై " స్ప్రెడ్ ద లవ్ టీం " ప్రత్యేక శ్రద్ధ వహించి బస్తీల వద్దకు యువతి,యువకులు జట్టుగా వెళ్లి వారికి నెలసరి సమయంలో ప్రత్యేకంగా ఉపయోగించాల్సిన హైజినిక్ కిట్ (ఒక్కో ప్యాక్ లో 6 ప్యాడ్లు) అందించి వారికి అవగాహన కల్పించారు.2020 వ సంవత్సరం మధ్యన కరోనా చాలా విలయతాండవం చేస్తున్న సమయంలో కుటుంబం ఉన్నప్పటికీ అనాథగా రోడ్డుపై కొందరిని బట్టలు, ఆహారం అడుగుతూ తమ కంటపడితే అసలు విషయం ఆరాతీస్తే తనకు ఇద్దరు కొడుకులని అందులో పెద్దకొడుకు ముందుకు బానిసై లివర్ సమస్యతో మరణిస్తే, ఉన్న చిన్నకొడుకు భార్య మాటలు పట్టుకొని బయటకు నెట్టిన విషయం చెపుతున్న ఆ కౌసల్య రెడ్డమ్మ చూస్తే తమ గుండె చాలా బరువెక్కిందని... చివరికి ఆమెను వృద్ధాశ్రమంలో చేర్పిస్తామని చెప్పిన తను తన కుటుంబాన్ని చూడాలని వెళ్లిన ఆ తల్లి కన్న ప్రేమను చూస్తే మాకు అర్థమైంది ఏమిటంటే... మనల్ని కని పెంచి ప్రయోజకున్ని చేయడంలో సర్వస్వం కోల్పోయిన మన తల్లిదండ్రులను మనం కాపాడుకోలేకపోతే రేపు మన పరిస్థితి కూడా ఎంటో అర్థం చేసుకోవాలని సైఫ్ మరియు ఆయన స్ప్రెడ్ ద లవ్ టీం సభ్యులు తెలుపుతున్నారు. అలాగే చాలా మంది కుటుంబాలు లేని అన్నాశ్రయులు ఉన్నారు. వారికి మనం వృధా చేసే తిండిని ఆదా చేసి వారి ఆకలిని తీర్చడంలో భాగమవుదని ఆశిస్తూ...మీ " సైఫ్ – స్ప్రెడ్ ద లవ్ " టీం

## మృతిని కుటుంబానికీ ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం ఉప్పల ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ జెట్పీటిసి తలకొండ పల్లి :



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల్ మండల్ మాదుగుల గ్రామానికి చెందిన కురుమేడు లలిత మృతి చెందిన విషయం స్థానిక మాజీ వార్డు సభ్యులు వరికుప్పల వెంకటరమణ ద్వారా తెలుసుకొని లలితమ్మ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ తలకొండపల్లి జెట్పీటిసి ఉప్పల వెంకటేష్ అన్న గారు తన ఉప్పలట్రస్ట్ నుండి 3000 వెయ్యిల రూపాయలు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో రుద్రాక్షల శ్రీను కొప్పుల జగన్ గౌడ మాజీ ఎంపీపీ అన్నపాక జంగయ్య పూసలి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఫిరోజ్ నగర్ ఉపసర్పంచ్ అంజమ్మ మృతు దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీకసిరెడ్డి నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** ఈరోజు గౌరవ ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి గారు మాడ్గుల మండల కేంద్రంలో దివంగత మాజీ కేంద్ర మంత్రి శ్రీ సూదిని జైపాల్ రెడ్డి గారి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్ (పేట) గ్రామ ఉప సర్పంచి అంజమ్మ అకస్మాత్తుగా చనిపోయిన విషయం తెలిసి ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదుపరి మాడ్గుల మండల కేంద్రంలో ఇటీవల చనిపోయిన విజయ డైరీ చైర్మన్ జెల్ల యాదయ్య తల్లి కిష్టమ్మ చనిపోయిన విషయం తెలుసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మయ్య భార్య లలిత చనిపోయిన విషయం తెలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి 3,000/– తక్షణ ఆర్థిక సహాయం అందించారు. మాడ్గులకి చెందిన బావండ్ల పూజిత కు మంజూరైన %జవీ% సహాయ నిధి చెక్కును బాధితులకు అందజేశారు. ఆయన వెంట మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో చిత్తడైన రోడ్లు



**శుభ తెలంగాణ :-** పుల్కల్ మండలం పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా నాలుగో వార్డు గల్లీలో పూర్తిగా మట్టి రోడ్లు ధ్వంసం అయ్యాయి రోడ్లు మొత్తం నీళ్లమయంగా మారాయి.చినుకు పడితే చాలు చిత్తడి అవుతున్నాయని,మా గల్లీలో సిసి రోడ్లు వేయాలని కాలనీ వాసులు వాపోతున్నారు.

## భారీ చెట్టును తొలగించిన అధికారులు.

**శుభ తెలంగాణ గూడూరు మహబూబాబాద్)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని గాజుల గట్టునుండి నెక్కొండ రోడ్డు వైపు వెళ్లే రహదారి మీద పెద్ద భారీ వృక్షం వర్షానికి నేల కూలింది. సమయానికి ఏ ప్రయాణికుల మీద పడకపోవడంతో ప్రాణ నష్టం ఏమీ జరగలేదని మండల ఎస్సై రాణా ప్రతాప్ తాసిల్దార్ అశోక్ కుమార్ తెలిపారు. వెంటనే ప్రయాణికుల రాకపోకలు నిలిచాయని తెలుసుకొని వారికి భంగం కలగకుండా ఉండేందుకు చెట్టును కోసి, తీసివేయడం జరిగిందని, గ్రామస్తులు కూడా సహకరించడంతో 2 గంటల్లోనే చెట్టు తొలగింపు సులువు అయిందని వారన్నారు. వీరిలో ఎస్సై



రాణా ప్రతాప్,తాసిల్దార్ అశోక్ కుమార్ మండల వైస్ ఎంపీపీ ఆరే.వీరన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వరదల వల్ల ప్రమాదకరంగా మారిన రహదారులు

**బారీ వర్షాలు, వరదలతో ప్రధాన రహదారులకు గండ్లు**



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో వారం రోజులుగా కురుస్తున్న బారీ వర్షాలతో వాగులు వంకలు ప్రమాదకరంగా ప్రవహించడంతో మండలంలో ప్రధాన రహదారులకు గండ్లు పడి ప్రమాద కరంగా మారాయి, ఆయా గ్రామాలకు రాక పోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి . కొత్త పేట నుండి కోటగడ్డ కు వెళ్లే ప్రధాన రహదారి లో కొత్త పేట గ్రామ సరిహద్దులో కోట గడ్డ బ్రిడ్జి పక్కనే ఉన్న రహదారి అలిగేరు వాగు నీటి ఉధృతికి బిటి రోడ్డు కొట్టుక పోయింది. బీమ్లా తండ నుండి పందిపంపులకు వెళ్లే బిటి రోడ్డు గుట్టలనుండి వచ్చే వరద ఉధృతికి రోడ్డు కిందనుండి బుంగ పడి రోడ్డు కుంగి పోయింది . కొత్త పేట నుండి ఇల్లందు ప్రధాన రహదారి నేషనల్ హైవే రోడ్డు ఎర్ర కాలువ సమీపంలో బిటి రోడ్డు కింద బుంగ పడి నీరు వెలుతుంది . శుక్రవారం చింతోని గుంపు నుండి తిమ్ముపురం రోడ్డు వట్టె వాగు సమీపంలో లోలెవల్ వతెన పై నీరు ప్రవహిస్తూ అటు మార్గం వైపు రాక పోకలు నిలిచి పోయాయి... బయ్యారం పెద్ద చెరువులోకి వచ్చే పంది పంపుల వాగు రెండు రోజులు పొంగి ప్రవహించడంతో బీమ్లా తండ, అల్లి గూడెం రోడ్డు అల్లి గూడెం వద్ద బ్రిడ్జి సమీపంలో బిటి రోడ్డు రెండు వైపుల కోతకు గురి అయినట్లు తెలిసింది. కొయ్యగూడెం గ్రామం సమీపంలో కంబాలపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి మసి వాగు పొంగి ప్రవహించడంతో రోడ్డు కోతకు గురి అయినట్లు గ్రామస్తులు తెలిపారు. వీటిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ యూనియన్ మండల ఎన్నిక

**శుభ తెలంగాణ :**మండల కేంద్రంలో శుక్రవారం ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ కె వి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ సమక్షంలో మండల ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా మెంటబోయినశ్రీశైలం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం నూతన అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ పెరిగిన డీజిల్ రేట్ పెరగడం వల్ల బతుకు బారమై జీవనం గడవలేని స్థితిలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి మా బతుకులలో వెలుగు నింపి ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు బీమా సౌకర్యాలు కల్పించి డ్రైవర్ లను ఆదుకోవాలని కోరారు నా



ఎన్నిక కు సహకరించిన మండల డ్రైవర్ లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులుగా ఉబ్బాని సురేష్, మల్యాల నరసయ్య,మరియు కార్యవర్గ సభ్యులు నాగరాజు, నయీమ్, సుధీర్, అమిర్ పాష వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత



**శుభ తెలంగాణ కనిగిరి జూలై28:** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ను పురస్కరించుకొని ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిని రక్షించడానికి ప్రకృతి సహజ వనరులను అయిన నీరు, గాలి, నేల, శక్తి, వృక్షసంపద, ఖనిజాలు మరియు జంతు వంటి వివిధ సహజ వనరులను రక్షించడం ఈ రోజును పాటించడం వెనుక ప్రధాన లక్ష్యం అని అన్నారు. పర్యావరణాన్ని, పచ్చదన్నాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పరిశ్రమలు వెదజల్లే వాయు, జల కాలుష్యంతో వాతావరణంలో సమతుల్యత దెబ్బ తిని ప్రకృతి వైపరీత్యాలు సంభవించి సునామీలు, భూకంపాలు వంటివి వస్తాయన్నారు. ప్రజలందరూ తమ భాద్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. ప్రకృతిని రక్షిద్దాం భావితరాలకు మంచి భవిష్యత్తు ఇద్దాం అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని ఎంపీడీవో మల్లికార్జున రావు సూచించారు. మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం దేవుడు సృష్టించిన ప్రకతి వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు.అడవులు, జల వనరులు క్రమేపీ తగ్గిపోతున్నాయి అని బాధను వ్యక్తం చేసారు. మనుషులే కాకుండా సమస్త జీవులు కూడా సుఖంగా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్ బి సి సి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, ప్రభుత్వఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసిపల్లి ఇంచార్జి మండల విద్యాధికారి జి.సంజీవ్, కనిగిరి మండల విద్యాధికారి 2 యు వి నారాయణరెడ్డి, ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ వెంకట రెడ్డి,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వెలుగురి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, వాసవి క్లబ్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ చారు మజుందార్

- నక్సల్ బరి స్ఫూర్తితో ఫాసిజంపై ప్రతిఘటన ఉద్యమాలు
- సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా
- పాలకుర్తిలో చారు మజుందార్ 51 వ వర్ధంతి




**శుభ తెలంగాణ జులై 29 పాలకుర్తి (జనగాం జిల్లా) :** సీపీఐ (యంయల్) వ్యవస్థాపక కార్యదర్శి, భారత విప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ చారు మజుందార్ అని సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీపీఐ (యంయల్) బరేషన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ చారు మజుందార్ 51 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చారు మజుందార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఆనాడు ప్రారంభించిన విప్లవోద్యమం దేశవ్యాప్తంగా విస్తరింపబడిందని, వేలాది మంది అమరుల అమరత్వంతో విప్లవోద్యమ వెల్లువ కొనసాగిందని తెలిపారు. 1970లో తీవ్రమైన అణిచివేత, ఉద్యమం వెనుకంజ నేపథ్యంలో పార్టీని పునర్వ్యవస్థీకరించి 49 సంవత్సరాలు అవుతుందని గుర్తు చేశారు. చారు మజుందార్ ఆశయాలను సీపీఐ (యంయల్) లిబరేషన్ కొనసాగిస్తుందని, ప్రజల ప్రయోజనాలే పార్టీ ప్రయోజనాలుగా పనిచేస్తూ మారిన పరిస్థితులనుగుణంగా ఎత్తగడలను రూపొందించుకొని పార్టీ ముందుకు పోతుందని తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, లౌకిక దేశాన్ని మత రాజ్యంగా ఫాసిస్టు పాలకులు మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థల్ని సర్వనాశనం చేస్తూ భారతదేశాన్ని తిరోగమన వైపు తీసుకెళ్తున్నారని, ప్రజా ఉద్యమాలపై అణిచివేత, ప్రశ్నించే గొంతుకలపై ఊపా లాంటి నల్ల చట్టాలు ప్రయోగిస్తున్నారని తెలిపారు. అత్యాచారాలు, హత్యలు చేసే హంతకులకు సన్మానాలు సత్కారాలు చేసే ప్రభుత్వం కేంద్రంలో కొనసాగుతుందని, మణిపూర్ రాష్ట్రంలో మారణ హెూమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చేయిస్తుందని తెలిపారు. మహిళల్ని నగ్నంగా ఊరేగింపు చేసిన ఘటనలతో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ పరువు ప్రతిష్టలు దిగజారిపోయాయని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేసి మనుస్మృతిని రాజ్యాంగంగా తీసుకువచ్చి పరిపాలన చేయాలనుకుంటున్న ఫాసిస్టు పాలకులకు ప్రతిఘటన ఉద్యమాల ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బీజేపీ మతతత్వ శక్తులను ఓడించేందుకు వామపక్ష శక్తులు, లౌకిక శక్తులు ఏకం కావాలని అందులో భాగంగానే ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యంయల్) లిబరేషన్ జిల్లా నాయకులు జీడి సోమయ్య, మామిండ్ల శోభన్ రాజ్, తూర్పాటి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై రాకపోకలు నిషేధం

**టేకులపల్లి జూలై 28 శుభ తెలంగాణ :**టేకులపల్లి మండల కేంద్రం లోని పెగళ్లపాడు గ్రామ పంచాయతీ తూర్పుగూడెం గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జి పై నుండి వరద పొంగి పొర్లు తున్నది , కావున బ్రిడ్జి పై నుంచి రాకపోకలు నిషేదించబడినది అది గమనించిన పెగళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈర్ల లక్ష్మినారాయణ ప్రమాద హెచ్చరిక బోర్డు ను పెట్టడం జరిగింది, ఈ కార్యక్రమం లో జాటోత్ నరేష్ నాయక్,బానోత్ రవి పాల్గొన్నారు



# నేడు చేరాల ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**భూదాన్ పోచంపల్లి శుభ తెలంగాణ :** ప్రముఖ జానపద గాయకుడు, రచయిత, ఆదర్శ కళా నిలయం వ్యవస్థాపకుడు చేరాల ప్రకాష్ కు డాక్టరేట్ లభించనుంది. తమిళనాడు కు చెందిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యునివర్సిటీ కళా, సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసింది. ఆయన గౌరవ డాక్టరేట్ ను శనివారం తమిళనాడు లోని హూసుర్ లో అందుకోనున్నారు. ఆదర్శ కళా నిలయాన్ని స్థాపించి గత 26 సంవత్సరాలుగా వేల సంఖ్యలో కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నాట్యం, జానపద నృత్య కళా కారులను ప్రోత్సహించడంతోపాటు తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రకాష్ జానపద గాయకునిగా, రచయితగా, షార్ట్ ఫిలిం దర్శకునిగా సమాజానికి ఉపయోగపడే విధంగా తమ కార్యక్రమాలను రూపొందించుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఆదర్శ కళానిలయం వ్యవస్థాపకుడు చేరాల ప్రకాష్ కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేయడంతో అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుడుని పరామర్శించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**శుభ తెలంగాణ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం సీనియర్ నాయకుడు బాల్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డిని శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు.ప్రవీణ్ రెడ్డి స్వల్ప అస్వస్థకు గురై ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సా పొందారు. ఇటీవల చికిత్స పొంది ఇంటికి చేరుకున్న బద్దం ప్రవీణ్ రెడ్డిని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కిసాన్ నగర్ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాగౌడ్, ముప్కాల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, కిసాన్ నగర్ ఎంపిటిసి రామరాజు గౌడ్, మాజీ ఎంపీపీ నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ సూరజ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు శరత్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ గా బానోత్. రాము నాయక్



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బాల్యాతండాకు చెందిన రామునాయక్ కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా పని చేస్తూ మండలంలోని వెంకట్రాం పురం సర్పంచ్ గ కొనసాగుతూ నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు జాతీయ ఆదివాసి కాంగ్రెస్ నాయకులు బెల్లయ్య నాయక్ మహబూబాబాద్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ గా నియమాకం ఉత్తర్వులు అంద చేసినట్లు శుక్రవారం బానోత్ రామునాయక్ తెలిపారు . వారికి సహకరించిన బెల్లయ్య నాయక్, మాజి ఎంపి , కేంద్ర మంత్రి బలరాం నాయక్ కు , జిల్లా అద్యక్షుడు భరత్ చంద్రారెడ్డి కి ఇతర మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపాడు . ఈసందర్భంగా మాట్లాడుతూ నాపై గురు తర బాద్యతతో అప్ప చెప్పిన పదవికి న్యాయం చేస్తూ , రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టిని అధికారలోకి తీసుక వచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# మానవత్వం చాటుకున్న సురక్ష సేవా సంఘం..



**అబ్దుల్లాపూర్మెట్, జూలై 28 శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్ నివాసి కవిత భర్తను రోడ్డు ప్రమాదంలో కోల్పోయి ఇద్దరు పిల్లలు కిరాణా షాప్ నడుపుతూ జీవనం సాగిస్తుంది. ఈ నెల నాలుగవ తారీకు రామోజీ ఫిలింసిటీ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తన కుమారుడు భరత్ తీవ్రస్థాయిలో గాయపడటం జరిగింది. ఇటీవల ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన భరత్ మందుల ఖర్చులకు, భోజనానికి ఇబ్బంది పడుతున్నట్టు తెలుసుకున్న సురక్ష సేవా సంఘం గ్రూపు సభ్యుల నుండి విరాళాలు సేకరించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సురక్ష సేవా సంఘం అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్, సంఘ సభ్యులు కొండం కృష్ణంరాజు, బొడుసు రఘు యాదవ్, రాకేష్, నరేందర్, సాయితేజ, భోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది విశ్వ నగరమా.. విషాద నగరమా...?




**జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడించిన కాంగ్రెస్ పార్టీ....**

**ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి..**

**ఎల్బీనగర్, జులై 28 శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జీహెచ్ఎంసీ కార్యాలయం ముట్టడిలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు. కొద్దిపాటి వర్షాలకే అతలాకుతలం అవుతున్న నగరాన్ని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల వైఖరి ఖండిస్తూ... ఎల్బీనగర్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గన్ పార్క్ నుండి భారీగా ర్యాలీగా బయలుదేరి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడించి, నిరసన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ ను విశ్వనగరంగా మారుస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ.. విషాద నగరంగా మారుస్తున్నారని రాంరెడ్డి మండిపడ్డారు. వర్షాలతో, వరదలతో ఇబ్బంది పడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతుంటే ఏమాత్రం పట్టనట్లు కేసీఆర్, కేటీఆర్ లు మాత్రం ఫార్మ్ హౌస్ లకే పరిమితమయ్యారని రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు వర్షాలు పడితే, పేద ప్రజలకు పదివేల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మీ నాయకులు, కార్యకర్తలు పంచుకోవడం నిజం కాదా అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పుడు వారం రోజులుగా వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతుంటే మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఏమైపోయారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పనులను 30% కమీషన్ కి కక్కుర్తి పడి అవగాహన లేని కాంట్రాక్టర్లకు ఇస్తే, చాలా పనులు మధ్యలోనే ఆగిపోయి ఈరోజు ఈ దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వందల కోట్లు ఖర్చు పెడుతున్నామని మీడియాల ముందు కల్లబొల్లి మాటలు చెబుతూ.. ప్రధాన రహదారులలోని ఫ్లై ఓవర్లు మాత్రం చూపిస్తూ కాలనీలను ఏమాత్రం పట్టించుకోకపోవడం వలన ఈరోజు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు. ఈ అవినీతి ప్రభుత్వపు మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఏమాత్రం అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. వరదబాధితులకు తక్షణ సహాయం 10,000/- ప్రకటించాలని, నీట మునిగిన ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని మల్ రెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరసింహ యాదవ్, కిషోర్ గౌడ్, మంజులారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గాంధీ నాయక్, రమేష్ నాయక్, జైపాల్ రెడ్డి, చందులాల్, షరీఫ్, కరీం, సుజాత రెడ్డి, కల్పన రెడ్డి, శరత్ రెడ్డి, కళ్యాణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి**



**శుభ తెలంగాణ :** పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకపోయి చనిపోయిన అన్నదమ్ములు పిండి యాకయ్య,పిండి శ్రీనివాస్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి.భారీ వర్షాలతో అన్ని గ్రామాల్లో చెరువులు అలుగు పోస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాల్లో పాలు పంచుకోవాలని అన్నారు, ఈ సమయంలోనే ప్రజలకు అండగా నిలబడాలని అన్నారు. వరదలతో పెద్ద వంగర మండలం పోచంపల్లి ఘటన బాధాకరమని, అన్నదమ్ములు వరదలో కొట్టుకుపోయి చనిపోవడం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, తిరుపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమ్యా నాయక్, పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, పోచంపల్లి గ్రామ సర్పంచ్ (మాజీ) కుందూరు మదన్మోహన్ రెడ్డి, తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమరాజు శేఖర్, పెద్ద వంగర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సీతారాం నాయక్, మండల సీనియర్ నాయకులు ముత్యాల పూర్ణచందర్, తోటకూర శ్రీనివాస్, ఎండి ముక్తార్ పాషా, పెద్ద వంగర పట్టణ యువత అధ్యక్షులు అనపురం వినోద్, రసాల కొమురయ్య, పన్నీర్ వేణు, సుదగాని రాంబాబు, కనుకుంట్ల నరేష్, బాలాజీ, మేడుదుల వెంకన్న, పగిడిపాల అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలో సివిల్ కాంట్రాక్టర్ పండ్లు అందజేత.



- **కరెంటు, ఫ్యాన్లు,మొరం కు అయ్యే ఖర్చు.**
- **బిఆర్ఎస్ మండల నాయకులు మందుల.ప్రవీణ్ ఆధ్వర్యంలో.**

**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** గూడూరు మండల కేంద్రంలోని పడమర అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు, తల్లులకు సివిల్ కాంట్రాక్టర్ అయినా మల్లె పాక.నాగరాజ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఆనారోగ్య బారిన పడకుండా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు గురికాకుండా నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, ఆహారం తినే ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అదేవిధంగా అంగన్వాడీ కి కావాల్సిన కరెంటు, మరియు ఫ్యాన్లు, సెంటర్ ముందున్న ఆవరణలో పిల్లలు ఆడుకోవడానికి మొరం కూడా పోయించడానికి ఒప్పుకోవడం జరిగిందని, ఆవరణలో తాటి చెట్లు ఉండడంతో పిల్లలు ఆడుకోవడానికి ప్రమాదాకరంగా మారడం తాటి పండ్లు కింద పడడంతో ఎవరి మీద ఎప్పుడు పడుతుందో అని అంగన్వాడి టీచర్ పోలేపాక.రమక్క తెలియజేయడంతో ఆ చెట్లను తీసేయడానికి ఆయన ముందుకు రావడంతో ఆయనకు మందుల ప్రవీణ్, అంగన్వాడి టీచర్ రమక్క, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఏ అవసరం ఉన్నా నన్ను సంప్రదించాలని సివిల్ కాంట్రాక్టర్ నాగరాజు హామీ ఇవ్వడం జరిగిందని టీచర్ పోలేపాక రమక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మందుల.ప్రవీణ్,నవత,లత, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయిన కుటుంబానికి ఆపద్బాంధవులు ఫౌండేషన్. చేయూత

**శుభ తెలంగాణ ::** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గీసుకొండ మండల కేంద్రానికి చెందిన మేకల ఐలమ్మ ఇల్లు కూలిపోయింది. ఆమె దయనీయ స్థితిని తెలుసుకున్న. ఆపద్బాంధవులు ఫౌండేషన్. వారి వారి కుటుంబానికి. హార్దిక సహాయముగా 25 కేజీల బియ్యం మరియు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఫౌండేషన్ ప్రతినిధి రామ్మూర్తి. స్థానికులు మేకల ప్రసాద్. బాబు. పుష్ప. తదితరులు పాల్గొన్నారు



## అతివృష్టి వరదల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

**ఏఐకేఎంఎస్ డిమాండ్**



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:....గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అతివృష్టి వరదల వలన రైతాంగం అతలాకుతలమయ్యారు. వాగులు, చెరువులు భారీగా ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయ్యాయి. లక్షలాది ఎకరాల పంట పొలాలు రోజుల తరబడి నీట మునిగి కుళ్ళిపోయాయి. ఫైర్లన్ని వరదలకు కొట్టకపోవడమే కాకుండా పొలాలు కోతకు గురై ఇసుక మేటలు వేసి వేలాది ఎకరాలు సేద్యానికి పనికిరాకుండా పోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం ఇప్పుడప్పుడే తగ్గే సూచనలు కనిపించడం లేదు. మంత్రులు ప్రజాప్రతినిధులు అరకొర ప్రకటనలు, పైపై ఆర్భాటాలు తప్ప నష్టపోతున్న రైతాంగం గురించి ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇంతవరకు వ్యవసాయ శాఖ, ప్రభుత్వ యంత్రాంగం నష్టపోయిన పంటల గురించి సర్వేకు కూడా ఆదేశించలేదు. తొలకరి ప్రారంభంలోనే పైర్లన్నీ ధ్వంసం కావటంతో రైతాంగం తలలు పట్టుకొన్నారు. ఈవానలు,వరదల వలన దారుణంగా నష్టపోయింది రైతాంగమే.ఇప్పటికే రైతు రుణమాఫీ అందక,బ్యాంకు రుణాలు లభించక ఎన్నో ఇబ్బందులు పడుతూ సేద్యం చేస్తున్న రైతులు జరిగిన నష్టం నుండి కోలుకోలేని స్తితిలో వున్నారు.ఈవిపత్తు నుండి రైతాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది.ముఖ్యమంత్రి దీనిపై వెంటనే ప్రకటన చేయాలి. పంటలనష్టాన్ని, వరదకు కొట్టుకుపోయి కోతకు గురైన, ఇసుక మేటలు వేసిన భూముల సర్వేకు ఆదేశించాలి.నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందించి ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం..

## అభ్యాస మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు మోటివేషన్, సైబర్ నేరాలపై అవగాహన..

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జహేదా బేగం..**

**ఎల్బీనగర్, జులై 28 శుభ తెలంగాణ :** నేటి యువత ముఖ్యంగా అమ్మాయిలు ఇంటర్నెట్ ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియని సందిగ్ధంలో సైబర్ నేరాలకు బలవుతున్నారు. మొబైల్ వాడకాన్ని నిషేధించడమే సైబర్ నేరాలకు పరిష్కారం అనేలా టెక్నాలజీని నిందిస్తున్నారు. కనీస అవగాహనతోనే సైబర్ సమస్యలకు పరిష్కారమని డాక్టర్. జాహెదాబేగం అన్నారు. అభ్యాస మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఆర్గనైజేషన్ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్, మహిళా మార్గదర్శక, ఎన్ఎస్ఎస్ మహిళా విభాగం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హయత్ నగర్ రాజనీతి శాస్త్ర విభాగాధికారిణి డాక్టర్. జహేదా బేగం హాజరై విద్యార్థినిలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్. జహేదా బేగం మాట్లాడుతూ... ముఖ్యంగా సైబర్ నేరాల, గోల్ ఓరియెంటెడ్ విద్య, మహిళా సాధికారికతలపై అవగాహన కల్పించాము అని తెలిపారు. రాచకొండ షీ టీమ్ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కల్పించాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ చీప్ ట్రిక్స్.. ఇలానే కొనసాగిస్తే పతనమే!



తమ సినిమాను చూసేలా ఆడియెన్స్?ను థియేటర్‌కు రప్పించడం కోసం ఆయా చిత్రబృందాలు ఎన్నెన్నో వ్యూహాలు రచిస్తుంటాయి. అవన్నీ ప్రమోషన్స్?లో స్పష్టంగా కనిపిస్తూనే ఉంటాయి. ప్రచార చిత్రాల విడుదలలు, ఈవెంట్లు, టూర్లు, కాంటెస్టులు... ఇలా బోలెడంత హంగామా చేస్తుంటాయి మూవీటీమ్స్?. మా చిత్రంలో కొత్త కథ ఉందని చెప్పడంతో మొదలుకొని.. అవసరమైతే రిలీజ్? తర్వాత అదనంగా మరి కొన్ని సీన్స్?, సాంగ్స్?ను కలపడం వరకు ప్రతిదీ.. ప్రేక్షకుల్ని ఆకర్షించడం కోసమే.

అయితే ప్రేక్షకుల్ని ఆకర్షించేందుకు.. బాలీవుడ్ ఈ మధ్య కొత్త దందా మొదలుపెట్టింది. తమ సినిమా థియేటర్?లో చూసేందుకు, అదనంగా మరికొన్ని టికెట్లు తెగడం కోసం ఓ కొత్త పంథాను ప్రారంభించింది. అదేంటంటే.. గతంలో ఎప్పుడూ లేని రీతిలో.. సినిమాను ప్రమోట్? చేసేందుకు ఆ చిత్రాల టికెట్లను భారీ స్థాయిలో మరొకరు కొనుగోలు చేయడం, ఫ్రీగా టికెట్లను పంచడం, ఒకటి కొంటే ఇంకొకటి ఇవ్వడం, టికెట్ల రేట్లలో రాయితీలు ఇవ్వడం కాస్త ఎక్కువగానే చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో రణ్?వీర్?–ఆలియా రాకీ ఔర్ రాణి కీ ప్రేమ కహాని చిత్రం రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమా కోసం 50 వేల టికెట్లను.. ప్రముఖ సంస్థలైన కజారియా, పెప్సీ బ్రాండ్లు కొనుగోలు చేశాయి. వీకెండ్‌లో ఈ టికెట్లను ఫ్రీగా పంచుతున్నట్లు తెలుపుతూ తమ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. అలాగే స్టూడెంట్స్ కోసం ఫ్రీగా టికెట్లను పంచనుంది మూవీటీమ్.

అంతకుముందు ప్రభాస్ ఆదిపురుష్ సినిమా విషయంలోనూ ఇలానే జరిగింది. వేల కొద్ది టికెట్లను బయట సంస్థలు కొనుగోలు చేసి సినిమాను ప్రమోట్ చేశాయి. కార్తిక్ ఆర్యన్? షెహజాదా సినిమాకైతే ఒకటి కొంటే ఇంకోటి ఫ్రీ అనే ఆఫర్?ను ప్రకటించాయి. కానీ ఈ చిత్రాలు ఇన్ని బంఫర్ ఆఫర్స్ ప్రకటించినా ప్రేక్షకుడ్ని ఆకట్టుకోలేకపోయాయి. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచాయి. అదే సమయంలో గతవారం ఇక్కడ రిలీజైన హాలీవుడ్? సినిమాలు ఓపెన్?హెయిమర్?, బార్బీ చిత్రాలు భారీ స్థాయిలో వసూళ్లను అందుకున్నాయి. పైగా వీటి టికెట్ ధరలు కూడా వేలల్లోనే ఉన్నాయి. అయినా ఆడియెన్స్? ఈ సినిమాను చూసేందుకు ఆసక్తి చూపారు. అంతకముందు షారుక్ పఠాన్ కోసం ఎలాంటి ఆఫర్లను ప్రకటించలేదు. అయినా ఆ చిత్రం ఏకంగా రూ.1000 కోట్లు కొల్లగొట్టింది. అంటే ఇక్కడ అంతిమంగా అర్థమవుతున్న విషయం ఏంటంటే.. సినిమాలో కంటెంట్ ఎక్సైటింగ్? ఉంటే.. ఎలాంటి ఆఫర్స్?తో సంబంధం లేకుండానే ఆటోమెటిక్?గా సినిమా చూసేందుకు ప్రేక్షకుడు థియేటర్?కు వస్తాడు. కాబట్టి టికెట్స్?పై ఆఫర్?ను ప్రకటించడం, ఫ్రీగా పంచడం, అనవసరమైన ఎక్సైటింగ్ చీప్ ట్రిక్స్? ఆఫర్స్?ను ప్రకటించి బాలీవుడ్?.. తనంత తానే బాక్సాఫీస్? ఎకానమిక్?ను(ఆర్థిక వ్యవస్థ) నాశనం చేసుకుంటుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే బాలీవుడ్? ఇండస్ట్రీ ఎకనామీ దారుణంగా పడిపోతుందని, కుదేలవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ఇలాంటి ఫ్రాడ్? కార్పరేట్ ?బుక్కింగ్స్? వంటి ప్రచారాలను మానుకోవాలని సూచిస్తున్నారు. లేదంటే బాలీవుడ్ ఇమేజ్? పూర్తిగా దెబ్బతింటుందని చెబుతున్నారు. ఎక్సైటింగ్? ఆఫర్స్?మీద దృష్టి పెట్టడం మానేసి ప్రేక్షకుడి అభిరుచికి తగ్గట్టుగా కంటెంట్? ఉండేలా ఫోకస్? చేయాలని సూచిస్తున్నాయి.




**క్రాప్ టాప్‌లో ఆమ్నా షరీఫ్ యొక్క అధునాతన చిత్రాలు**



**శోభితా ధూళిపాళ గ్లామరస్ ఫోటోషూట్**

# బాక్సాఫీస్ హిట్.. ఈ బ్యూటీలకు చాలా అవసరం 'బ్రో'





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ కలిసి చేస్తున్న సినిమా బ్రో. తొలిసారి మామ, అల్లుళ్లు కలిసి నటిస్తుండటంతో, ఈ మూవీపై ఎక్కువ అంచనాలు ఉన్నాయి. ముందు నుంచి ఈ మూవీ పై హైప్ పెంచుతూ వస్తున్నారు. ముఖ్యంగా పవన్ ని వింటేజ్ లుక్ లో చూపించడం అందరికీ నచ్చుతోంది. ఇటీవల ట్రైలర్ విడుదల చేయగా, విపరీతంగా నచ్చేసింది. కేవలం పవన్ కోసమే ఈ మూవీచూసేవాళ్లు ఉన్నారు.

అయితే, ఈ మూవీపై ఎక్కువ ఆశలు పెట్టుకుంది మాత్రం హీరోయిన్లే. ఈ మూవీలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. ఒకరు కేతిక శర్మ కాగా, మరొకరు ప్రియా వారియర్. ఇప్పుడు బ్రో మూవీ హిట్ అవ్వడం పవన్, తేజ్ కి అంతగా అవసరం కాకపోయినా.. కానీ, వీరికి మాత్రం చాలా అవసరం. ఎందుకంటే, ఈ ఇద్దరు బ్యూటీలకు ఇప్పటి వరకు మంచి హిట్ పడింది లేదు. కేతిక కి తెలుగులో ఇది నాలుగో చిత్రం. ముందు చేసిన మూడు సినిమాలు బాక్సాఫీసు వద్ద బోల్తా పడ్డాయి. రొమాంటిక్, లక్ష్య, రంగ రంగ వైభవంగా, ఈ మూడు చిత్రాల్లో కేతిక అందంగా కనిపించినా, మంచి నటన కనపరిచినా, ఆమెను అదృష్టం వరించలేదు. ఫలితంగా, ఆమె ఆశలన్నీ బ్రో మూవీ మీదే పెట్టుకుంది. బ్రో మూవీ క్లిక్ అయితేనే కేతికకు మళ్లీ ఛాన్సులు వచ్చే అవకాశం ఉంది.

ఇక ప్రియా వారియర్ ది కూడా ఇంచు మించు అదే పరిస్థితి. తెలుగులో నితిన్ చెక్ మూవీలో, అదేవిధంగా, తేజ సజ్జ సరసన ఇష్క్ అనే మూవీల్లో నటించింది. ఈ రెండూ కూడా క్లిక్ కాలేకపోయాయి. ఈ రెండు సినిమాల తర్వాత ఆమెకు తెలుగులో అవకాశం రావడానికి కూడా చాలా కాలం పట్టింది. ఇప్పుడు ఈ బ్రో మూవీలో నటిస్తోంది. అందుకే, మళ్లీ ఆమె తెలుగులో క్లిక్ అవ్వాలి అంటే, ఈ బ్రో కచ్చితంగా బ్లాక్ బస్టర్ కావాల్సిందే.

ఇక, ఈ మూవీ క్లిక్ కావాలంటే పవన్ మ్యాజిక్ చేయాల్సిందే. పవన్ చేతిలోనే ఇద్దరు ముద్దుగుమ్మల భవిష్యత్తు ఆధారపడి ఉంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక, ఈ మూవీ జులై 28వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com